Registered No. HSE-49/2016

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

THE ANDHRA PRADESH GAZETTE

PUBLISHED BY AUTHORITY

W.No.7 AMARAVATI, FRIDAY, FEBRUARY 17, 2023 **G.2658**

PART I - NOTIFICATIONS BY GOVERNMENT, HEADS OF DEPARTMENTS AND OTHER OFFICERS

--x--

NOTIFICATIONS BY GOVERNMENT

యువజనాభ్యుదయ, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ

(సా. అ. భా)

ఆంధ్రప్రదేశ్ అధికార భాషా చట్టం, 1966వ సంవత్సరపు 9వ చట్టంలోని 5 (1) వ విభాగం అధికార భాషా సంఘం సభ్యుల నియామకం.

(జి.ఓ.ఎం.ఎస్.నెం.2, యువజనాభ్యుదయం, పర్యాటక మరియు సాంస్కృతిక (సా.అ.భా), ఫిబ్రవరి నెల 8వ తేది, 2023.)

పరిగణన పత్రము :

1. జి.ఓ.ఎమ్.ఎస్. నెం. 25, యువజనాభ్యుదయ, పర్యాటక మరియు సాంస్కృతిక (సా.అ.భా) శాఖ, తేది: 28.10.2022.
2. జి.ఓ.ఎమ్.ఎస్. నెం. 26, యువజనాభ్యుదయ, పర్యాటక మరియు సాంస్కృతిక (సా.అ.భా) శాఖ, తేది: 27.12.2022.
3. సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ, విజయవాడ, లేఖ.సంఖ్య. ఎ1/66/2023, తేది. 01.02.2023.

****

ఉత్తర్వు :

పై ఒకటవ పరిగణన పత్రం ప్రకారం రాష్ట్రంలో అధికార కార్యకలాపాల నిమిత్తం, అధికార భాష యైన తెలుగును పరిపాలనలో ఇతోధికంగా ఉపయోగించడానికి తగువిధంగా చర్యలు చేపట్టడానికి, పరిపాలనలో తెలుగు వాడుక ప్రగతి సమీక్షించి, ప్రభుత్వానికి తగు సూచనలు, సిఫార్సులు చేయుటకు 1966వ సంవత్సరపు 9వ ఆంధ్రప్రదేశ్ అధికార భాషా చట్టం 5(1)వ విభాగాన్ననుసరించి, ప్రభుత్వం అధికార భాషా సంఘానికి అధ్యక్షునిగా శ్రీ. పి. విజయ బాబు గారిని నియమించడమైనది.

2. పైన రెండవ పరిగణన పత్రం ప్రకారం డా.గాజులపల్లి రామచంద్రా రెడ్డి గారిని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం సభ్యునిగా నియమించడం జరిగింది.

3. పైన మూడవ పరిగణన పత్రం ప్రకారం, పై అంశాలను పరిగణన లోనికి తీసుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికార భాషా సంఘానికి ఈ దిగువ తెలిపిన మరియొక ముగ్గురు వ్యక్తులను సభ్యులుగా రెండు సంవత్సరములు కాల పరిమితితో నియమించాలని నిర్ణయించడమైనది.

1. డా . కత్తి వెంకటేశ్వర్లు గారు
2. డా . తవ్వ వెంకటయ్య గారు
3. డా డి . మస్తానమ్మ గారు

రజత్ భార్గవ,
ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి.

---x---